# అతివ వర్ణన

శ్రీ సన్యాసి కవిగారు సుమారు 1850 లలో వ్రాసిన గంగా వివాహంబు అనే రచనలోని అతివని వర్ణించే రమ్యమయిన ఒక జానపదం ఇక్కడ చూడండి.



చెలియ చక్కందనము చెప్ప శక్యముగాదు
పున్నమచంద్రుని బోలు నెమ్మోము
తరుణి నేత్రంబులు తామర తుల్యములు
అంగన నెన్నుదురు అర్ధచంద్రుండు
చెక్కిళ్ళు అద్దములు శ్రీకారములు చెవులు

చక్కని నాసికము సంపంగి మొగ్గ

గళము శంఖము వీపు కదళికా పత్రంబు

భామ పాలిండ్లు యాబంగారు గిండ్లు

నళినాక్షి నూగారు నల్లచీమాల బారు

వళులు యలలకొప్ప కౌను గగనంబు

కాంత భుజములు లతల్ కటియు పుడమినిబోలు

జలములోపల సుడి జలజాక్షి నాభి

అరటి బోదెలబోలి అతివ పెందొడలుండు

సఖియ పాదములు సరసీరుహములు

Keywords: ativa varNana, ativa, jalajAkshi, nAbhi, bhujamulu, nAsikamu, sampangi mogga, gaLamu Sankhamu, araTi bOde, jalamu, nEtramulu tAmara tooDulu, kadaLikA patramu, chekkiLLu addamulu, chevulu SrIkAramulu